ఆర్థికశాస్త్రమూ - నీతిశాస్త్రమూ

కామేశ్వరరావు నిద్ర లేస్తూనే - "యివ్వాళ తారీ ఖెంతన్నావు?"- అని భార్యవేపు చూశాడు అలవాటు చొప్పున. సుభద్ర అద్దం ముందు నుంచొని ముఖాన కుంకుమబొట్టు పెట్టుకొంటున్నది. సుభద్రకు క్యాలెండరు చూట్టం చేతకాదు. సూర్యకుమారి బొమ్మతో - ఒక నిలువు వరసన వారాల పేర్లూ, ఇంకో నాలుగైదు వరసల్లో అంకెలూ. ఈ వారాలకూ ఆ అంకెలకూ పొత్తు కుదర్చటం తనకు చిన్నతనంలో కొట్లమీది బడిపంతులు నేర్పలేదు. తను తారీకు చెప్పమనీ వచ్చిన క్లిష్ట సమయం దాపురించినప్పుడల్లా-"అదుగో, ఆ యింగ్లీషు గళ్ళబడి (క్యాలెండరుకు వచ్చిన తిప్పలు) మార్చి తెలుగుది తెమ్మని ఎన్నిసార్లు మొత్తుకోనండీ?" అంటుంది. లేకపోతే - "మా నాన్నగారు నన్నే యిస్కూలు బడికి పంపలేదు సుమండీ. నేను చదివినరోజుల్లో యీ గళ్లూ బొళ్లూ ఏమీ లేవు. పెద్దబాలశిక్ష, సుమతీశతకం, బాలరామాయణం, ఎక్కాల పుస్తకంలో తిథులూ, తెలుగు సంవత్సరాలూ——". తనకు నిండా పాతికేళ్ళు లేకపోయినా, సుభద్ర తను చదువుకొన్న రోజుల్ని గురించి చెప్పేటప్పటి భావవత్తుల తాకిడికి, కామేశ్వరరావుకు శ్రీరాములవారి వంశీయుడైన ఇక్ష్వాకు మహారాజూ, ఇండియా చరిత్రలో చైనా యాత్రికుడు ఫాహియాను జ్ఞాపకం వస్తుంటారు. సుభద్ర పల్లెటూరి అమాయికత్వానికి అటువంటి ప్రతినిధిగా నిలుస్తుంది.

సుభద్ర కొంచెం ఆలోచించి - "నిన్న యిరవైరెండు అన్నారు గదండీ?" అన్నది.

"నీ మొహం. యివ్వాళ యిరవైఅయిదు. రోజూ అయితే కామేశ్వరరావు నవ్వుకొనేవాడు. కాని అందుకు బదులుగా పక్కమీద దొర్లాడు. అటువంటి దొర్లిగింత లెప్పుడూ దివ్యజ్ఞానం ప్రసాదించటంకద్దు. అనుకొంటున్నాడు - "జేబులో దమ్మిడీ లేదు - ట్రాం ఎక్కడానికూడా. ఎక్కడ తన ఆఫీసు - ఎక్కడి మైలాపూరు! ఈ నెల జీతాలు రాగానే ఎనభై రూపాయల అప్పుతీర్చాలి. జీతాలకు యింకా వారం రోజుల గడువున్నది. యిప్పటి కప్పుడే దమ్మిడీలేదు. ఏ నెల కానెల యిదే వరస——"

పేపరువచ్చి జ్ఞానమత్తును అరికట్టేసింది. "స్టెర్లింగు విలవ మారుతుందా?" - యీ 'హిందూ' చస్తే హెడ్డింగులు మార్చదు గదా. "పశ్చిమ జర్మనీకి ప్రజాసత్తాక ప్రభుత్వం" (బ్రిటీషువాడు వేలుపెట్టిందల్లా ప్రజాసత్తాకమే అవుతుందిగా.) "వచ్చే నెలనుంచి జమీందారీల రద్దు——" ఆ తరవాత సినిమా పేజీ - "వనభంగినీ పిక్చర్సు వారి గౌరీ గంగాసంవాదంలో నాయకి." వారఫలితాలు......ఆ(......

శ్రీ మునిపల్లెరాజు

కామేశ్వరరావు శిష్టాచారంగల కుటుంబంలోంచి వచ్చాడు. మద్రాసునగర జీవితంతో అది ఎక్కువ పోటీకి రాకపోయినా, తన పూర్వీకు లిచ్చిన సంపద - పాపభీతి - నీడలాగా తనను తిరుముతుంటే, పార్టీలదగ్గర రూపాయి, రెండు రూపాయల లంచాలుగూడా పుచ్చుకోకుండా నిరాకరించటంవల్ల - ఆఫీసులో గణేష్ అయ్యర్లూ, ఆనందరావులూ తన్ను పిచ్చిపుల్లాయికింద కట్టేశారు. మీనన్‌తో తను మొన్న ఖచ్చితంగా అన్నాడు- "ఆగస్టు 14-1947 అర్ధరాత్రి లగాయతు లంచాలు పుచ్చుకొంటున్న వాళ్ళందరూ దేశద్రోహులే" నని. మీనన్ తెలివికలవాడు. ముందు కాళ్ళకు బందాలువేసే తెలివి. "ఆమాట నిజమేనయ్యా. కాని నువ్వు వాళ్ళను పీడిస్తున్నావా లేక వాళ్ళే యిస్తున్నారా అనేది ప్రశ్న. బల్లకిందుగా పార్టీ వచ్చి యిస్తున్నది - ఏదో నువ్వు వాళ్లకోరి గించిన సహాయంచూసి. వద్దని తిరస్కరిస్తావా? అసలు...వచ్చిన తిప్పలు...మన జీతాలు చూడు —— —" అదీ మీనన్ వరస.

కళ్లు కర్కాటక లగ్నంమీదికి పోయినై. తను కర్కాటకంలో పుట్టాడు——. అవి గండపెండేరీ దండధారణ బ్రహ్మచార్యస్య ద్వితీయ పుత్ర శ్రీ శ్రీ శ్రీ అపవాద భయంకర అనంతరామానుజ సిద్ధాంతి నామధేయస్యగారి వారఫలితాలు. - "వారం మొదట్లో దారా పుత్రాదులకు క్షాయలా. తత్కారణంగా ధనవ్యయం. వారాంతంలో ధనాధిపతి...మంచి స్థానంలోకి మారటంవల్ల గాలిపాటుగా అధిక ధనలాభం. ఈ వారం స్పెక్యులేషన్లలోనూ, పోటీలలోనూ ఈ లగ్న జన్మస్థులకు చాలా లాభిస్తుంది." ఆ క్రిందనే పాశ్చాత్యజ్యోతిశ్శాస్త్ర పద్ధతి ప్రకారం :— అదృష్టానికి - పచ్చరంగు, ఏడవ నెంబరు."

ఊఁవ్ - యిటువంటి మంచి ముక్కలు యీ మధ్య తనెప్పుడూ చూడలేదు. తను పిలవకుండానే ఈలవచ్చింది. తను ఈల పాటలో రఘురామయ్య అంతటివాడు. మంచంమీదినుంచి తను కిందికి చిన్నసైజు హనుమంతులవారిలాగా దూకినప్పుడు, కొద్దిగా అంభుసాకృత్యంలో, కాలుజారింది. "అదృష్టం అంటే యిలావుండాలి సుమా" అని తను ప్రకాశంగా అనుకొన్నాడు. సుభద్ర నోరువిప్పి చూచింది.

* * *

మొదటి తేది అక్టోబరు.

ఆఫీసులో మీనన్ తిరిగి ప్రత్యక్షం.

"మిష్టర్ రావ్! రేస్ సీజన్ ప్రారంభం రేపు శనివారం నుండీ"

".........ఓ.......... గుర్రప్పందేల మాటా?"

"ఎప్పుడైనా చూశావా యిదివరకు?" అని మీనన్ సిగరెట్ పొగ వూదాడు.

కామేశ్వరరావు మద్రాసులో చూడని 'ఉడ్‌లాండ్స్ హోటల్లాం'టి దుబారు వస్తువుల్లోనూ గిండీరేసు కోర్సు (గుర్రప్పందేల ఆటస్థలం) ఒకటి. దానికి ప్రత్యేక కారణాలున్నై. రామ కవచం వారి అల్లుడు నాలుగొందల రూపాయల వుద్యోగం చేస్తూగూడా దివాలా ఎత్తేట్ట - యీ పందేలకు పోయి. ఒక్కసారి వెళితే చాలు...యిక

ఆర్థికశాస్త్రమూ - నీతిశాస్త్రమూ

కైలాస్‌లాంటి పిచ్చి పట్టుకొంటుందని ఆయనే అనేవాట్ట. ఇదిగూడా జూదంతో సమానమే గదటండీ. కాకపోతే ప్రభుత్వం వారుగూడా దీనిమీద నిషేధం వెయ్యటం దేనికి?—నలుడూ, ధర్మరాజూ, తండ్రి చిన్నప్పుడు వల్లె వేయించిన వేదపాఠాలూ కామేశ్వరరావు స్మృతికి తట్టినై.

"ఎబ్బెబ్బె...! అటువంటి కబుర్లు నా దగ్గరలేవు. యీ పెద్ద జూదాలంటే నాకు మంట."

"ఓ కమ్! యింకేనా మిస్టర్ రావ్! మీ ఆంధ్రులంటే పెద్ద ధైర్యం గలవాళ్ళని మేమంతా అనుకొంటూంటాం. చూసినంతలోనే ఏమైపోతుందోయ్ - అసలు నిన్ను జూదాలు ఆడమని నే నన్నానా. ఒకసారి నాతో వచ్చి చూద్దువుగాని అని నేనే పిలవబోతున్నా." అని మళయాళం బిడ్డ మీనన్ కనుబొమలు రెండుసార్లు పైకెత్తాడు.

ఆ మాట నిజమే. అంతేకాదు - ఆంధ్రులనే మాటకు కామేశ్వర్రావుకు వుక్రోషం వచ్చింది.

"అయితే రేపుపోయి చూద్దాం పద"- అన్నాడు పళ్ళు నగం బిగించి. అప్పుడు తండ్రి జ్ఞాపకం వచ్చాడు. కాని మీనన్ సిగరెట్టు పొగతెర అడ్డం కట్టింది. ఆరోజే జీతాలు ముట్టడంవల్ల ఆ పల్చని తెరగూడా మాంఛి మందంగా కనిపించింది.

* * *

ఇంటికి వెళ్ళంగానే సుభద్ర తన మామూలు ధణితిలో ఒక్క ముఖంపెట్టి "వాళ్ళు వచ్చి వెళ్ళారండీ." అన్నది.

"వాళ్ళెవళ్ళు?"

"వాళ్ళేనండీ - యింటివాడూ..."

కామేశ్వర్రావు గుండెల్లో రాయిపడ్డది. మూణ్ణెల్ల అద్దె బాకీ - 75 రూపాయలు. అన్ని బాపతులు కలిపి తన చేతికివచ్చిన జీతం నూటయిరవై రూపాయలు. ఈ పద్దు సంగతి తను బొత్తుగా మరిచిపోయినాడు.

"పాలవాడూ—" రోజుకు అర్ధసేరు చొప్పున పడిపోతున్నర.

"చక్రయ్య కొట్టు—"

చక్రయ్యకొట్టిది పచారీ దినుసుల వ్యాపారం. నిజానికి కొట్టిది పాతబాకీ. రెణ్ణెల్లక్రితమే యిస్తానని తను వప్పుకొన్నాడు.

"ఆ కొట్టివచ్చి నానా మాటలూ అని పోయాడు. మీరు రెణ్ణెల్లనించి ముఖం తప్పిస్తున్నారట...మీరు అయినా అదేమిటండీ...ఏనెలకి ఆనెల తీర్చక—"

సుభద్రకు ఆర్థిక శాస్త్రంలో ఏమాత్రమూ ప్రవేశంలేదు. సుభద్రను వంటలో తప్పితే యింకే విషయంలోనూ తను మెచ్చుకోలేదు.

"ఇదుగోనండీ - డాక్టరుగారి బంట్రోతు యీ చీటీ యిచ్చిపోయాడు."

చదువుకొన్నాడు. పిల్లవాడికిచ్చిన మందులకూ, సుభద్రకిచ్చిన నాలుగు యింజక్షనలకూ బిల్లు - పదహారు రూపాయలు. జీవితం నశ్వరమైనది. ఏ మొత్తమైనా ఆప గలదు గాని డాక్టరుగారి బిల్లు ఆపలేదు. ఈ డాక్టర్లున్నారే...వీళ్ళకు మానవజీవితాల మీద అంత దగ్గర అధికార సంబంధాలున్నాయి.

కామేశ్వర్రావు మనస్సుకు కొద్దిగా టెంపరేచరు వచ్చింది. చిత్త శాంతికోసం మెరీనా బీచివేపు వెళ్ళాడు.

తన మనస్సులాంటి సముద్రం. తన



దినదినమునకు ఇంక స్వచ్ఛమైనటువంటియు, ఇంక మనోహరమైనటువంటియునైన చర్మము

రెక్సోనాలోని కేడిల్‌తో ఈ అద్భుతమైన మార్పును మీరు తెచ్చుకొంటారు

రెక్సోనాయొక్క కేడిల్‌తోగూడుకొన్న నురుగును మీ చర్మముమీద మెల్లగా రుద్ది తరువాత కడిగివేయండి. మీ చర్మము దినదినమునకు ఇంక మృదువుగాను, ఇంక స్వచ్ఛముగాను అగుటను చూస్తారు.

రెక్సోనా

ఇది ఒక్కటే కేడిల్‌తో గూడిన సబ్బు

* చర్మమును పోషించేటటువంటియు, చర్మమును మెత్తగ చేయునటువంటియునైన మూనెల ఒక ప్రత్యేక మిశ్రమమునకు రిజిస్టర్డ్ పేరు

RP. 107-50 TL

బాకీలవంటి అలలు. రాత్రివంటి నీళ్ళు... దుఃఖంలో గూడా కవిత్వం రాశినవాళ్ళు వున్నారట. కాని తన మాదిరిగా బీచి విడవటం లేదు, నవ్వుతున్నది. ఎత్తు మడమల బూట్లు వేసుకొన్న దొరసానులు గూడా నవ్వుతున్నారు. తమ ప్రియుల్తో రహస్యంగా మాట్లాడుకొంటున్నారు. వాళ్లది ఎటువంటి జీవితం? తన బ్రతుకూ? బ్రతుకంటే చలనంలేని పెద్దశిలాగాదు. వేదాంతమూ గాదు. కలగూడా కాదు. దొరసాని జీవితంలో చలనాలు వున్నవా? అనుకొన్నాడు. ఉన్నా అవి ఎటువంటివో తనలాంటి బాకీల జీవితపు చలనాలు మాత్రం కావు. వేదాంతం వెనక బొంకవచ్చు. దాక్కోవచ్చు. కలల వెనక దాగుడుమూతలాడవచ్చు. మధురమైన బాధలు అనుభవించవచ్చు. కాని తన బాకీల జీవితానికి ఈ ఆనందా లేమీ లేవు.

కామేశ్వర్రావుకు 'యిమోషన్' వచ్చింది. ప్రపంచం అంతా ఏకమై తన్ను నిర్దయగా, యీ బాకీల యజ్ఞవేదికను బలిపశువుగా అంటగట్టింది. కళ్ళవెంట నీళ్ళు గూడా వచ్చాయి. గుండె బరువుగా కొట్టుకొన్నది. కంఠం కనబడని వస్తువులతో పెనుగులాడింది. సినిమాకు వెళ్తేనో... అక్కడ యీ యజ్ఞవేదికను, ఎత్తుబూట్ల దొరసానిని, డాక్టరుగారి బిల్లును కొంతసేపైనా మరిచిపోవచ్చు.

లేచాడు. రెండడుగులు ముందుకు వేశాడు. వెనకనించి ఎవరో కేకేశారు.

"కామేశం—"

వెంకట్రామయ్యగారు, తండ్రికి బాల్యమిత్రులు. సుభద్ర ఆయన్ను గురించి చెప్పవలసి వచ్చినప్పుడల్లా "అంకెల వుద్యోగి" అంటుంది. అంకెలతో వుద్యోగాలు నిర్వహించేది అకౌంటెంట్లు.

పిల్లా జెల్లా యోగక్షేమాలు అయిపోయినాయి. కందిపచ్చడి రుచులూ, ఆఫీసు విశేషాలు జరిగిపోయినై. వెంకట్రామయ్యగారు తను కదలకుండా తనను కదలనియ్యకుండా తాత్సారం చేస్తున్నారు. తనకు తెలుసు, ఎందుకో...ఆకలిలాగా సముద్రం హోరుమంటున్నది. తనకు తెలుసు - ఎందుకో.

"బాబాయిగారూ! నన్ను క్షమించాలి. మీవద్ద పుచ్చుకొన్న చేబదులు. యిదిగో... నిన్ననే వచ్చి యిద్దామనుకొన్నాను." జీతం కవరులోకి చేయిపోనిచ్చి మూడు పదుల నోట్లు అందించాడు. అసలు ఈ బాకీని తను లెక్కలో వేసుకోలేదు.

"దాని కేమిలేవోయ్" - అంటూ తండ్రిగారి ఆ బాల్యమిత్రులు కదలిపోయినారు.

కామేశ్వర్రావుకు ఆకలయింది. సినిమా దారి తప్పించి యింటికి వెళ్ళాడు.

వప్పుచారు వడ్డిస్తూ, ఆర్నెల్ల క్రిందటి ముచ్చటను తిరిగి ఎత్తింది సుభద్ర.

"మా నాన్నగారు కార్డు రాశారు..."

"ఆయన ఎప్పుడూ అవే రాస్తుంటాడుగా" - అన్నాడు మధ్యలోనే - "కవర్ల ఖరీదు పెంచారులే" యీ మధ్య.

"మీరు జవాబు వ్రాయరాయెను. ఆయన దిగులుపడి ఛస్తున్నారు. మీ కింత బింకం ఏమిటండీ? మీరు ఏ వుద్యోగం చేస్తున్నారో యింత ముక్క రాసి పారేస్తే నామోషీ వచ్చిందా?"

మామగారికి మగపిల్లలేరు. నలుగురూ ఆడసంతానమే. తనకూ ఆయనకూ అయిదేళ్ళాయె మాటపట్టింపువచ్చి. అంతకుముందు తను నిరుద్యోగంగా సికింద్రాబాదులో వుండేటప్పుడు నెలకు పాతికో పరకో... ఆమాట కొస్తే...యేభైదాకా ఆయనే సర్దేవాడు. ఆయనకు పెద్దల్లుడంటే అంత ప్రాణం. కాని ముసలాయనఒక్క పొరబాటు చేశాడు. తను అల్లుడికి డబ్బు పంపుతున్న సంగతి ఆనోటా యీ నోటా వేశాడు. కామేశ్వర్రావుకు నిజంగానే నామరదా వచ్చింది. తను మద్రాసువచ్చి యేకాయేకిని వుద్యోగంలో ప్రవేశించాడు. మళ్ళీ తన దస్తూరీని మామగారికి చూపించలేదు. ముసలాయన అల్లాటప్పా ఆద్మీకాడు. ఘరానా మనిషి. అల్లుడు అలిగాడని తెలిసి గూడా, "వాడే తన పేర ముందు రాయాలి" అన్నపట్టులో వున్నాడు. కథ యిట్లా తిరిగినప్పుడు కామేశ్వర్రావు, మామగారు రేడియో కొనుక్కునేందుకు, తన కూతురి పేరే పంపించిన ఐదొందల రూపాయిలు తిప్పి కొట్టించేశాడు.

"రాయకపోయినావా - మీ అల్లుడు నాన్‌గజెటెడ్ ఆఫీసరు వుద్యోగం చేస్తున్నాడని."

"ఆ ఆఫీసేమిటో మీరే రాస్తే ఆయన ప్రాణం..."

"ఆయన ప్రాణాని కొచ్చిన ఫర్వా ఏమీలేదు."

సుభద్ర పమిటె చెంగుతో కళ్ళద్దుకొన్నది.

"పోనీ ఆ కార్డుమీద యింత అడ్రసన్నా రాసివ్వండి."

కామేశ్వర్రావు మజ్జిగ పోసుకోకుండా విస్తరిముందునుంచి లేచిపోయాడు. హిందూ ధర్మపత్ని గనక సుభద్ర ఆరాత్రి ఎంగిలిచేయలేదు.

* * *

జీతాన్నీ, జీవితాన్నీ చూసిన కామేశ్వర్రావు ఆరాత్రి నిద్రపోలేక పోయినాడు. చివరకు భగవద్గీతకోసం గాలించాడు. ఆ గ్రంథం కనిపించలేదు. మళ్ళీ ఆలోచనల్లో పడ్డాడు. తండ్రిగారి వేదాంతం తనకు సరిగ్గా అతకలేదు. తనకు మృత్యువంటే భయం. వెనక - జీవితంలో భయపడవలసిందల్లా ఒక్క మృత్యువే అనుకొనేవాడు. ఇప్పుడు మృత్యువుకన్నా చల్లనైనదీ, నల్లనిదీ, విషాదపూరితమైనదీ అయిన యింకోవిషయాన్ని వస్తువును చూశాడు - బాకీలు ... అప్పులు ... తను ఆఫీసులో, వీధిలో సంపాదించుకొన్న మర్యాద, బంధుమిత్రాదుల్లో అంచనా వేసుకొంటున్న తన గౌరవం - ఏమైపోతాయ్ - యీ డబ్బు చిక్కుల్లో? తన కిక లేవా - బ్రతుకులో తీపిదనమూ, గృహంలో శాంతి, ఇల్లాలి ఆరోగ్యమూ, బిడ్డడి భవిష్యత్తూ, కలలూ, కోరికలూ...?

కామేశ్వర్రావు నిరాశను 'ఎనలైజ్' చేసుకొంటున్నాడు. యథార్థాన్ని గాదు నిరాశను. తమకు కలిగే ప్రతిదుఃఖానికీ, ప్రళయానికీ, జరిగే ప్రతి అన్యాయానికీ తమ కర్మఫలాన్ని నిందించుకొనే హిందువుల శతాబ్దాల వేదాంతం, అతని కణకణాల్లో అణువు అణువుల్లో అతికివుండి అందుకు అడ్డం వచ్చింది.

రేపు తను యింటివాణ్నీ, పాలవాణ్నీ, చెట్టినీ, డాక్టరునూ చూడలేడు - మళ్ళీ

ఉడకపోసే కాలంలో

చల్లగా విశ్రమించుటకు

ఉషా పంకాలు

తక్షణమే డెలివరీకి సిద్ధంగా ఉన్నవి.

A. C. సీలింగ్ పంకాలు: 36", 48", 56", 60" ల ఊపు.

A. C. టేబిల్ పంకాలు: 16" అవి - అర్థవలయంగా తిరుగునవి, బిగింపబడినవి, నలుపు, మీగడ, ఆకుపచ్చరంగులలో తెరువబడిన - మూయబడిన రక్షక జల్లెడలు కలిగియున్నవి.

A. C. కాబిన్ & పెడెస్టల్ పంకాలు: 16" ల ఊపు.

తయారు చేసినవారు:

జే ఇంజనీరింగ్ వర్క్సు.

కలకత్తా-31.

సర్కిల్ సేల్సు ఆఫీసు:

120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు 1.

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

అల్లయిడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్,

120, అర్మీనియన్ వీధి, మద్రాసు - 1.

★ ఆర్థికశాస్త్రమూ - నీతిశాస్త్రమూ ★

ఒకటవతారీకున సైతప్పితే. వెంకట్రామయ్యగార్ని తను తన వెనకటి గర్వంతో తిరిగి పలకరించలేదు. తెల్లవారింది."—

అయ్యో - పిల్లవాడికి పాలడబ్బా అయిపోయింది" అన్నది సుభద్ర.

* * *

కామేశ్వర్రావు ఆఫీసులో కూడా పని చేయలేదు. మోచేతులు టేబిలుమీద పెట్టి, అరచేతులు బుగ్గలకు ఆనించుకొని, తెగిపోయిన ఆలోచనల్ని పొడిగిస్తున్నాడు.

1. పేపరు ఆపేసెయ్యాలి. పాలకు మూడు



హాకీ ఆట "మిక్కిలి దురాశాపూరితము" అనిన వ్యక్తి...

హాకీ ఆట అంత హితకరమైన క్రీడకాదని అతని అభిప్రాయము. ఆట ఆడుతూ బెంతుని విరువడానికి మనను రాక దానినే అంటిపెట్టుకొని కొందరు దురాశాపూరితులై పోరాడుతూ ఉంటారని అతని అభిప్రాయము. ఆ ఆటలోని స్వారస్యాన్ని అతడెప్పుడు గుర్తించాడు. అతని అభిరుచి మరీ ముదిరింది. ఇప్పుడంటాడు కదా: "హాకీ కఱ్ఱని పట్టుకొని చిత్ర విచిత్రమైన పనితనం చూపుతూ బెంతుని కొట్టే తీరు దేవతలు దిగివచ్చి చూడవలసిన దృశ్యం" అని.

ఈనాడు కూడా తేనీటి విషయమై జుగుప్సాకరమైన అభిప్రాయాలు కల వారిని అనేక మందిని మనం చూచాము. కాని వారందరూ ఇప్పుడు తేనీటిని సేవిస్తూ అందలి అప్యాయమానాన్ని, సంపూర్ణ తనూ. ఉద్రిక్తాన్ని గుర్తించి ఆనందిస్తున్నారు.

హాకీ ఆటను ఖండించిన వ్యక్తి కూడా తేనీరు తన అభిమాన పానీయమని అంటున్నాడు.

సెంట్రల్ టీ బోర్డు వారిచే ప్రచురింపబడెను.

తేనీరు

మీకు మరింత ఉత్సాహం కలిగిస్తుంది.

స్వర మిగులుతుంది - యిందువల్ల.

2. పనిమనిషిని తగ్గించెయ్యాలి.

3. పాలు అర్ధశేరునుండి పావు శేరుకు కోత.

4. కాఫీకి స్వస్తి.

5. ఆఫీసులో కిళ్లీలకు సోడాలకుగూడా.

6. టెన్నిస్ రాకెట్ అమ్మేయాలి.

7. అప్పులు తీసుకోగూడదు. లేనప్పుడు మానటం నేర్చుకోవాలి.

ఎనిమిది...తొమ్మిది ... పాయింటు తర వాత పాయింటు రాసుకుంటూ పోయాడు. పేపరూ, కాఫీ, పాలూ, గుడ్డలూ అతనికి మానవ జీవితంలో దౌర్బల్యాలుగా కని పించినై. భోగాలు గాదు దౌర్బల్యాలు. అంతా ముగించి కింద ఒక వాక్యం వ్రాశాడు - "కంచే చేనుమేస్తున్నది." మధ్యాహ్నం యింటినుండి తెచ్చిన టిఫిన్ బంట్రోతుకిచ్చి ఆ చీటిని యింటికి పంపాడు.

"రావ్! వేప్రపంచంలో వున్నావ్?" మీనన్!

*　　*　　*

రేసుకోర్సుమీద సినిమా స్టార్లనుండి, రెవెన్యూ ఆఫీసు బంట్రోతులదాకా కని పించారు కామేశ్వర్రావుకు. రేసుకోర్సంతా కుబేరుడి పెళ్ళి పందిరివలె వుంది - అన్ని రకాల సిల్కు చీరలు, అన్ని ఫాషన్ల సూట్లు.

ప్లీడరుగుమాస్తా వెంకటరత్నంగారు పలక రించారు. వెంకటరత్నంగారిది తక్కువ హోదా వుద్యోగమయినా ఆయన్ను తెలిసిన వారు చాలా తక్కువమంది. బజార్లలో ఎరిగినవాళ్లందరితోనూ తన కూతురి పెళ్ళికి కట్నం యివ్వలేకపోతున్నానని గద్గదిక స్వరాల్లో చెప్పుకుంటూ ఆయన అపార మైన సానుభూతి సంపాదించుకొన్నాడు. పాపం. వాళ్ల ఆఫీసరుగూడా నల్లకళ్ళ జోడుతో చేతుల్లో గుర్రాల పుస్తకంతో పచార్లు చేస్తున్నాడు. చాలా తెలిసిన మొగాలు వీపుమీద తట్టినప్పుడు రావు మొదట్లో సిగ్గు, లజ్జలతో మెలికలు తిరి గాడు. మీనన్ పక్కనే వున్నాడు - "నీకెందు కంత భయం? ఇరవయ్యోశతాబ్ద మంతా యిక్కడే వుంది, చూద్దువుగాని" అన్నాడు. అవును, ఆమాట నిజమే.

మీనన్ ప్రతివిషయమూ చెప్పాడు విపు లంగా - ప్రతివస్తువునూ వినయంగా చూపిం చాడు. "టిక్కెట్లన్నీ ఎలెక్ట్రిసిటీతో నడప బడుతూన్న యంత్రాలమీద అచ్చు కొట్టి యిస్తారు. కూడికలూ, తీసివేతలూ అన్నీ యంత్రాలే చేస్తాయిట. జాకీల్లో వీళ్ళు వీళ్ళు ఘట్టివాళ్లు. వీళ్ళువీళ్ళు అప్రెంటిస్ జాకీలు. ఈగుర్రాన్ని ఫలాని మహారాణి గారు యిన్నివేలకు కొన్నారు. ఆగుర్రా లకు ట్రైనరు ఫలాని నవాబుసాబ్. అదిగో, ఆ బోర్డుమీద గెలిచిన గుర్రాల నెంబర్లు. గెలుపు టిక్కెట్లు మార్చుకొనేది యిక్కడ. ప్లేస్ టిక్కెట్లు అక్కడ. ఒక్కొక్క గుర్రంమీద ఎన్నెన్ని టిక్కెట్లు అమ్ముడు పోయినాయో ఆ ఎలెక్ట్రిక్ బోర్డు చూపి స్తుంది."

మీనన్ ఖుర విజ్ఞానయంత్రంలాగా కని పించింది రావుకు.

"అందరు శ్రీ నాగన్నల్లాగా నేను యీ పిచ్చి అంచనాలు వెయ్యను సుమా. గెలిచే గుర్రాల సంగతి నన్నడుగు." అని అన్నాడు చివరకు.

ఒకసారి కామేశ్వర్రావు అడిగాడు — "ఆ బక్కగుర్రంమీద అంత డబ్బెందుకు తగలేస్తావ్? ఆ గుర్రంకన్నా మంచివి అన్నివుండగా?" — జూదగాళ్ళ అంత ర్యాలు ఎల్లాంటివో బొత్తుగా తెలీనివాడు గనక.

"పోతే పోతుంది. దానికి పెద్ద విచార మేమిటి? కాని వస్తే పెద్ద మొత్తం. ఆ కొండకు యీదారం కట్టి పట్టు బడదాం. అసలు ట్రిక్కు చూస్తుండు - నా బక్క గుర్రమే గెలవాలి." అన్నాడు - మీనన్, ఒకవిధమైన చూపు చూసి.

"గుర్రప్పందేలు ఒకప్పుడు రాజరాజుల పోటీల ఆటలు. ఇప్పుడట్లాగాదు. ఈ రేసిం గును నడిపేవి పెద్దపెద్దక్లబ్బులూ, ట్రస్టులూ దేశమంతటా ఏర్పాటయినాయి. వాళ్లకింద అంతులేని సిబ్బందిగూడా. మిల్లు యజ మానులూ, మహారాజులూ, సీమదొరలూ, జమీందారులూ, షేర్ మార్కెటు బ్రోకర్లూ, సినిమా ప్రొడ్యూసర్లు వీళ్ళం దరూ ట్రష్టుల్లో సభ్యులు. వీళ్ళకు తోడు గుర్రాలయజమానులూ, గుర్రాల ట్రైనర్లూ, జాకీలు బుక్కీలూ. యిదంతా పెద్దలోక మానం సంఘం. ఎవరిపాట వీరోజున ఎక్కువగా వుంటే వాళ్ళ గుర్రాలు గెలు స్తుంటాయ్. అంతేగాదు. యిప్పుడు గుర్రా లకు మదమెక్కించి, పిచ్చి పరుగు పరి గెత్తించే యింజెక్షన్లు వున్నాయి. గుర్రాలకు ఎక్కువ ట్రైనింగు యివ్వటం, తక్కువ యివ్వటం మనకు కనబడదు. పైకి చూస్తే తంచకళ్యాణి. పరిగెత్తేప్పుడు మీరా సాయిబు మునలి దున్నపోతు. జాకీచూస్తే చావు బతుకుల్లో పోట్లాడుతున్నట్టుగా, కొరడాతో గుర్రాన్ని బాదుతూవుంటాడు. కాని నిజానికి జరిగేదేమి టనుకున్నావ్? గుర్రం మూల తిరుగుడులో వెనకబట్టానికి చేసే ప్రయత్నమే అదంతా. ఈ బుక్కీగా ళ్లున్నారే - వీళ్ళు - ఒక్కొక్కసారి లంచాలిచ్చి ట్రైనర్లనూ, జాకీలను కొనే స్తారు. ఆరోజున ప్రజను బాగా దోపిడీ చేస్తారు - మంచి గుర్రాలను వెనక్కు పట్టించి, సాధారణంగా దోపిడీలో ముఖ్య భాగం యీ క్లబ్బులదీ, ట్రష్టీలదీ."

కామేశ్వర్రావు యీమాటలు వినటం లేదు. అతడు మీనన్ టిక్కెట్టు కొన్న బక్కగుర్రం గెలవటం చూస్తున్నాడు. ఓడిపోయిన దొర జాకీలను, నవాబు గుర్రా లను చూస్తున్నాడు. ఆ దెబ్బతో మీనన్ నూట ఏభై రూపాయలు గెల్చుకున్నాడు. నోటిలో తియ్యనిసెలీవా వూరింది కామేశ్వ ర్రావుకు. నలువేపులా చూశాడు. అక్కడి మనుషులందరూ ఏదో పూనినట్టుగా అటూ యిటూ పరుగెత్తుతారు. కేకలువేసినాలంతే. ఆవేశం పూనిన కేకలు. ఆ వుత్సాహానికి హద్దులూ, పొలిమేరలూ లేవు. భూకంపం వచ్చినా ప్రజ అట్లా గోల చెయ్యలేరూ. ప్రతివాడికీ పట్టాభిషేకం జరిగినా అంత ఎత్తుగంతులు వేస్తారని అతనికి నమ్మకం కలగలేదు. ఒక జూదగాడు తనకు పూర్వ శితో క్షేళ్ళయినట్లుగా నవ్వుతున్నాడు. ఆ తిరునాళ్లలో తనూ ఒక వుత్సవవిగ్రహమై, ఆ పూజారుల్లో తనూ ఒకడై పోయాడు. శిష్టాచార సంపన్నుల సాంప్రదాయం గల కామేశ్వర్రావు.

*　　*　　*

సుభద్ర ఎదురుచూసింది. పిల్లవాడి పాల సీసా నిన్నటంగా అయిపోయింది. వట్టి పాలపీక నే పొద్దుట్నుంచీ చీకుతున్నాడు.

(55-వ పేజి చూడండి)

ఫుట్ బాల్ ఆటలో ఏ వూరివాళ్ళు ఎక్కువ సమర్థు లనే విషయంమీద గ్రిగ్ స్పోర్ట్సుకువచ్చిన అనేక స్థూళ్ల తాలూకు జట్టుకుర్రాళ్లు ఒక సారిగా వాదించుకొంటు న్నారు.

"మా వూరివాళ్ళు యముఆటగాళ్ళు" అన్నా డొకవూరి కుర్రాడు.

"మీ వూరివాళ్ళు యము ఆటగాళ్లయితే మా వూరి వాళ్ళు యముళ్లే" అన్నాడు యింకోవూరి కుర్రాడు.

అదృష్టశాస్త్రమూ - నీతిశాస్త్రమూ

(19-వ పేజీ తరువాయి)

కాని "స్వామి" రాలేదు. సుభద్ర సీతకు, సావిత్రికి, ద్రౌపదికి వారసురాలు - గనక పెదిమలు విప్పలేదు.

గడియారమూ, కాలమూ ఆగిపోయినాయి. వెలాతెలా పోతున్న నక్షత్రాలు ప్రపంచంలోని విషాదాన్నంతా తాగి కాంతిని పోగొట్టుకొన్నట్టు తోపింప జేస్తున్నై. కామేశ్వర్రావు తూలుతూ నడుస్తున్నాడు. బహుశః తన శిరస్సే లేక పాదాలో మేఘాల్లో వుండి వుండాలి. అంతే గాదు. ఈలపాటగూడా పాడుతున్నాడు. వచ్చి గది తలుపును ఒక్క తన్ను తన్నాడు. పిల్లవాడు కెవ్వున కేక వేసి మూర్ఛపోయాడు. హైందవ సతీ, లోకంలోని అన్ని సుగుణాలకు, నీతిశాస్త్రాలకు ధర్మకర్త్రి అయిన సుభద్ర మోకాళ్ళ మీద మ్రొక్కింది.

గతపదినిమిషాలసేపు లయనృత్యం చేసింది. ఉత్తరమూ, దక్షిణమూ తమ దిక్కుల్ని పరస్పరంగా మార్చుకొన్నాయి. స్థావరాలన్నీ కొన్ని క్షణాలసేపు జంగమమైన ప్రాణులయినాయి. భారతపత్ని తన కేశాలను తిరిగి ముడివేసుకొన్నది.

"మధ్యాహ్నం పంపించిన కాయితం ఏదే...ముండా..." గదంతా బ్రాందీకంపు కొట్టి, పిల్లవాడిగ్గూడా తెలివొచ్చింది.

అపరలయకారుడు కాయితాన్నందుకొని వందతుంపులు చేశాడు. భస్మాసురుడై

చేతులు బ్రహ్మాండంవైపు చాచి (అతనేమంత ఆజానుబాహుల కాడు -) అరిచాడు:

"జీవితంలో నేను అపజయాన్ని ఒప్పుకోను - ... ముమ్మాటికీ ... ఊహూఁ ......"

భారతదేశంలోని అన్ని వస్తువుల్లోనూ చౌకైనస్తువైన భార్యముందు, తనవంటి ధీరుడు అపజయాలు ఒప్పుకోవలసిన అవసరం ఏముంది గనక - మీనన్ యిప్పించిన డోసు అంత చక్కగా, ఘాటుగా పని జేస్తుంటే...? ఓటమి ఎక్కడవుందోగూడా తెలియకండా, తనచే భరించబడుతున్న ద్విపాదపశువు కాళ్ళు పడుతుంటే - వీరపురుషుడు మగతనిద్రపోయాడు - అరడజను వాంతులు అయినాక.

* * *

ప్రొద్దున్నే మసకచీకట్లోనే నిద్ర మెళకువ వచ్చింది. కాళ్ల కట్టిన ఎకనామిక్సు తెలీని సుభద్ర తన పాదాలకు తల ఆనించి రాత్రి చెడ్డకలలనూ, ఆకలినీ నెమరు వేసుకొంటున్నది. పిల్లవాడి డొక్కలుగూడా కనిపించినై - ఎక్కడో చాలా లోతుగా. తన తల యింకా దిమ్ముగానే వుంది - అది అపజయాలు ఒప్పుకోని మానవుడి తలే. ఎకనామిక్సు తెలిసిన ఘనుడితలే.

వారఫలితాలు చదువుకుంటూ కథానాయకుడు ఆఫీసుకు వెళ్లాడు. అక్కడ గుర్రాల పుస్తకం తప్పితే రికార్డులు ముట్టుకోలేదు. రోజూ పులిలాగా అరిచే తోటేలు సూపరింటెండెంటుగూడా విస్తుబోయి చూస్తూ వూరుకొన్నాడు. తన ప్రక్కనే మీనన్ రికార్డులు విప్పితే లోతుకుపోయిన కొడుకు డొక్కలూ, భార్య జాలికళ్ళూ కనబడతాయి. వాటిని వదిలి వారఫలితాలు మరొకసారి కలియజూశాడు. అంతా నిజమే. జయమే కనిపించింది. వారం మొదట్లో దారా పుత్రులు ఖాయిలా పడట్టుగా తార్కాణం డాక్టరుగారి బిల్లు.—"వారాంతంలో ధనాధిపతి మంచిస్థానంలోకిమారటం వల్ల గాలివాటుగా అధిక ధనలాభం.... స్పెక్యులేషన్లలో ఈజన్మలగ్నస్థులకు చాలా లాభిసుంది! — అధిక ధనలాభం! జీవితాన్నంతా నిన్న నేడు తారుమారుచేసినధనం. అంటే అపజయం ఒప్పుకోనక్కర్లేదు. వెంకట్రామయ్యగారి ముందు నక్క వినయాలకు పోనక్కర్లేదు. చెక్రయ్యచెట్టిని తిరిగి ఒదులు చీవాట్లు పెట్టవచ్చు. భయపడవలసిన వస్తువుల్లో తిరిగి ఒక్క మృత్యువే

మిగులుతుంది. తన ఆలోచనల అరాచకత్వంలో వేదాంతమూ, సూపర్ స్టిషనూ, వినాశకరమైన విమర్శనామిళితమైపోయాయి - అని ఫ్రాయిండ్‌లాంటి సైకో ఎనలిస్టు అనవచ్చు. కాని తను అనడు.

* * *

కామేశ్వర్రావు మొదటినుంచీ ఏడవ నెంబరు గుర్రంమీదే ఆశలు కుదుర్చుకున్నాడు. గుర్రాన్నెక్కే జాకీ ఒక ఐరిష్ దొర. దాని బరువు పుస్తకంలో ప్రకారం అంత ఎక్కువా కాదు, అంత తక్కువా గాదు. గుర్రం పరిగెత్తేకాలానికి వర్జ్యం కాస్తా వెళ్లిపోతుంది. గుర్రాల్ని పారేడ్ చేయించినప్పుడు గూడా ఏడవ నెంబరును జాగ్రత్తగా చూశాడు. అది మొదటి రకం రంగుల అరబ్బు గుర్రం.

మూడు సలభై అయిదుకు గుర్రాలన్నీ రేసుకోర్సు ఆరవ ఫర్లాంగుమూల బయలుదేరినై. తను మొదటినుంచీ తెలివి గల అంచనాలే వేసుకొస్తున్నాడు. ఆ గుర్రం దెబ్బకొట్టి గెలుస్తుందని చక్కగా తెలుసును గనక, యిందువిషయమై తను మీనన్ వద్ద అప్పుతెచ్చుకొన్న మూడు పదిరూపాయలనోట్లతోనూ, దానిమీదనే టిక్కెట్లు కొన్నాడు. గెలుపు విషయంలో ఈషణ్మాత్రపు సందేహంగూడా లేదు. రాహుకాలం వెళ్ళిపోయింది. మీనన్ గూడా దానిమీద కన్ను వేశాడు. వారఫలితాలు చెబుతున్నాయి. పైగా తను అపజయాలు ఒప్పుకొనే మనిషి గాదు. ఇటువంటి సువర్ణావకాశాన్ని జారవిడుచుకొనే మానవుడు మూర్ఖుడు!

గెలుపుసూల యింకో అరఫర్లాంగు దూరంలోవుండగా మీనన్ "బైనాక్యులర్స్" (దుర్భిణియంత్రం) అరువు పుచ్చుకొని చూశాడు. 7వ నెంబరు అన్ని గుర్రాలను వెనక్కుతోసి అప్పటికే పదిబారల ముందున్నది. గాలరీమెట్లమీద "పంటర్సు". అందరూ ఎవరిగుర్రాల నెంబర్లను వాళ్ళు వుచ్చరిస్తున్నారు - పెద్దగొంతుకల్తో. రావుగూడా - "అర్జునః ఫల్గుణః పార్థివః" అనుకొన్నాడు. వినాయకుడితో ప్రారంభించి యిష్టదేవతార్చన సలిపాడు (తనలో) ప్రకాశంగా - "ఏడు...ఏడో నెంబరు ... నంబర్ సెవెన్...కమాన్ నెంబర్ సెవెన్ ......"

ఏడో నెంబరు తప్పక గెలవాలి. శుభశకునాలన్నీ అల్లాగే కనిపించినై. తను గేలరీలో కూర్చొన్నప్పుడు తన ప్రక్క వాడు రహస్యంగా ఏడో నెంబరుకు ఎదురుగా గీతల మార్కులు వేయటం చూశాడు, అతడి ముఖంలో వర్చస్సు వున్నది. తను మొదటి

చినతర్వాత, ఒక నెలరోజులకి సుబ్బయ్య తేరుకున్నాడు. కానీ- మనిషి చిక్కి శల్యమయ్యాడు. ఓపిక లేదు. తిండి అసలే పడిపోయింది. ధైర్యస్థయిర్యాలు తగ్గిపోయాయి. దేన్ని చూసినా అనుమానం, భయం!

ఇప్పటికీ వెంకయ్యతో వీరయ్యంటూంటాడు. "వాడొక పిచ్చి సల్లయ్య! ఉత్తి అనుమానంతో చిక్కాడు—అంతేరా!" అని.

ఎంతటివాడికైనా అనుమాన పిశాచం యిట్టే లొంగదీస్కుంటుందని అనుకుంటూంటాడు—సుబ్బయ్య యిప్పటికీ. ★

టిక్కెట్టు కొనటానికి వెళ్లినప్పుడు - తను అడక్కముందే పక్కవాడు అడిగిన జ్ఞాపకం ప్రకారం టిక్కెట్లు అమ్మేవాడు ఏడో నెంబరు అచ్చుగుద్ది ముందు పడేశాడు. ఆ గుర్రాన్ని చాలామంది ఫేవర్ చెయ్యటం లేదు. అంటే డివిడెంట్లు జాస్తిగా వుంటాయన్నమాట. తను కొన్నవి ఆరు టిక్కెట్లు.

తను చాలా రోజుల్నుండి కాలువా కొనుక్కోవాలను కొంటున్నాడు. పిచ్చి సుభద్ర...దాని అమాయికత్వాని కదేసాటి. పాపం ఒక్క గ్రామఫోనయినా కొనాలి. ఈవారు మామగారువచ్చి ఆశ్చర్యపోతాడు ...పిల్లవాడికి మంచి గ్లాస్కో డబ్బాలు కొని...బుర్ర తక్కువ చెక్రయ్యను నాలుగు చీవాట్లు తినిపించాలి.

కాని కన్నుమూసి కనుతెరిచే నంతలోనే జరిగిపోయింది. తన గుర్రపు జాకీ విసురుగా కిందపడ్డాడు. దానివనకనే వున్న తొమ్మిది ముందుకు మోరచాచింది. బోర్డుమీద గెలుపు అంకెలు: 9, 6, 4 గా కనిపించినై. ఏడు...ఎక్కడ?

* * *

ఆ రాత్రి—

సుభద్ర మాట్లాడకుండా వడ్డిస్తున్నది.

"అయితే సుబ్బా, మీ నాన్నగారికి ఉత్తరం రాయాలన్నావుగాని రాశావా? కవరుమీద అడ్రెసు రాసి వుంచాను గూడా. మావగారికి నేనుగూడా రాసి చాలారోజులైంది....అయితే....మరిచాను - రాస్తావు గదా...'పిల్లవాడు కొంటె మాటలు మాట్లాడు తున్నాడు. చిలిపిపనులు చేస్తున్నాడు. నగరం గనక వీధుల్లోకి తీసుకు వెళ్ళటం పడదు. యిళ్లల్లో వాడికే మీ తోచదు. యిల్లు చిన్నది. యింట్లో రేడియో అన్నా లేదు. నేనుగూడా ఒక చీటి రాస్తాను."

సుభద్ర మళ్ళీ కళ్ళనీళ్ళు ఒత్తుకొన్నది. కాని యివి ఆనంద బాష్పాలు.

"యిదుగో...సుబ్బా...మనం కొంచెం ఖర్చులు తగ్గించుకోవాలి సుమా - నిన్నటి కాగితంలోని ఐటంలన్నీ చదివావుగదూ! ఆ పేపరువాణ్ణి మానెయ్యమని చెప్పు. నాకెందుకనో యిప్పుడిప్పుడు కాఫీ అంటే డోకు వస్తోంది."

సమయానికి కాఫీ తయారుకాలేదని తను తిన్న తిట్లలో ఒక్కటైనా సుభద్రకు జ్ఞాపకం రాలేదు.

మన్నాడు ఆఫీసులో మీనన్ సిగరెట్టు యివ్వబోయినాడు. కామేశ్వర్రావు నెమ్మదిగా "వద్దోయ్" అంటూ—

"మిస్టర్ మీనన్ - చూశావా? ఈ పత్రికలు...యీ పార్టీలు...యింత పని చేయించుకొంటారు...వాళ్ళ తాతగాడి సొమ్మల్లే...చివరకు మాట్లాడకుండా పోతారు"

మీనన్ కళ్ళరెప్పలు ఆర్పి తిరిగి తెరిచాడు. ★

"ఏంటోయ్! రోడ్డంటా అలా చూస్తున్నావ్?"

"ఆ! ఏం లేదు; అక్కడ పోతున్నాడే, వాడేనండి నా సైకిలు దొంగలించింది."

"ఓహో! అలాగైతే వాణ్ణెందుకు అరెస్టు చేయించలేదు?"

"సైకిలుకు కొత్త టయర్లు వేయించేవరకూ వేచియుందామని చూస్తున్నానండి."

—గోపీశ్రీ

★ కాలక్షేపం ★

(4-వ పేజీ తరువాయి)

దైన ఇట్టి కార్యసాధకునకే అట్టి సుఖదుఃఖాతీత వర్ణ సిద్ధిస్తుంది.

నిత్యమూ మార్పుచెందుతూ ఉండే లక్షణం జగత్తుకు ఉంది. మార్పు అంటే సంస్కారం. సంస్కరణం అంటే కాలానుగతమైన మార్పు. ఈ జగత్తుయొక్క మార్పు జగత్తుయొక్క నిత్యచలనం వల్ల కలుగుతోంది. జగత్తు అనేది స్తంభించి స్థాణువుగా ఉండదు. సదా మార్పు చెందుతూ ఉండడం అనేటటువంటి ఈ స్థూల బాహ్య జగల్లక్షణమే "చరలింగ తత్వం". వీరేశలింగం పంతులు పేరు చెప్తే అందరికీ జ్ఞాపకం వచ్చేది సంఘసంస్కరణ. "వీరేశలింగం పంతులు" అంటేనే "సంస్కరణ". సంస్కరణ వినా వీరేశలింగంపంతులు లేడు. సంస్కరణ అంటే మార్పు. వీరేశలింగంగారి బాహ్యచర్యల చరిత్రను స్థూలంగా పరిశీలిస్తే, వీరేశలింగ తత్వంలో ఉన్నటువంటిది చరలింగ తత్వమే అన్నట్లుగా కన్పిస్తుంది. కాని సూక్ష్మబుద్ధితో ఆయన అంతరాత్మలోని స్థాయీ భావమును పరిశోధిస్తే వీరేశలింగంగారిలోని విశిష్టతత్వం స్థిరలింగతత్వమని ఋజువు కాగలదు. మార్పులేని, స్థిరమైన, శాశ్వతమైన సత్యమునూ, ధర్మమునూ గ్రహించి దానినే అనుసరించవలెనని వాదించేది సనాతన మతం. వీరేశలింగం పంతులు పైకి సంస్కర్త. కాని, ఒక స్థిరమైన ధర్మప్రవృత్తి కలవాడగుట చేత సనాతనుడు.

దేహానికిగాని, మనస్సుకుగాని అవస్థాభేదములు ఎన్ని వచ్చినప్పటికీ తాటిఆకుల గ్రంథంలోని ఆకులు అన్నింటిలోనుంచీ పోతూ అన్నింటినీ ఒక్క గ్రంథంగా బంధించుచున్న సూత్రములాగున, ఒక్కటే స్థిరమైన స్థాయీభావం వీరేశలింగంగారి జీవిత దశాంతర్దశలలోని జీవితఘట్ట పరంపరలయందు కన్పిస్తోంది. దానినే ఆయనయొక్క ఆత్మవేదన అనవచ్చు. దానినే ఆయనయొక్క ఆత్మానందం అనవచ్చు. ఏమైనప్పటికీ, అచంచలమైన, మార్పులేని, స్థిరస్థావరమైన జ్యోతియొక్క దీపకళికలాగున ఒక ప్రజ్ఞ, ఆయనలో ప్రకాశించి ఆయనను ప్రబోధించింది. అదే ప్రకృతిలోని స్థిరలింగతత్వం. చలనంగల జగత్తులో చలనంలేని నిశ్చల తత్వం. ★

ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. నిరాశచెందిన వృద్ధులయందు శక్తి. ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.

మదన మంజరి ఫార్మసీ

184, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్డు

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు

నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి.

టామ్ సాయర్

వెల: 2-0-0

పోష్టుఖర్చులు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల

మద్రాసు-1

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras